# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | బుధవారం 01-01-2025 | సంపుటి : 06 | సంచిక : 88 | పేజీలు : 8 | వెల : రూ 3-00


## శబరిమలలో అన్నదానం

హైదరాబాద్ భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో జనవరి 7 నుంచి 14వ తేదీ వరకు శబరిమలలోని నీలకల్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు సమితి అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ.. శబరికి వచ్చే భక్తులకు, అయ్యప్ప స్వాములకు మార్గమధ్యంలో అల్పాహారం,అన్నదానం,తాగునీరు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.. ఇందుకు సంబంధించిన బ్రోచర్ ను ఉస్మాన్ గంజ్ లోని భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ప్రధాన కార్యాలయంలో భక్తులతో కలిసి ఆవిష్కరించారు.. 16ఏళ్ళుగా నీలకల్ లో వేలాది మంది భక్తులకు అన్నదానం చేస్తున్నట్టు చెప్పారు.



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
అధ్యక్షులు ఆవుల విజయభాస్కర రెడ్డి అడ్వకేట్ B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787


# ప్రజల కష్టాలు తీర్చేందుకే వచ్చా...

**ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే వచ్చా**
**ప్రతి ఒక్కరికీ న్యాయంగా పనులు చేయించాలనే తపన**
**పల్నాడు జిల్లా యల్లమందలో పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు**



గుంటూరు,డిసెంబర్31 ( విభారె) : ప్రజల కష్టాల్లో భాగం పంచుకోవడానికే తాను ఇక్కడికి వచ్చానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పనులు చేయించాలనేదే తన తపన అని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా యల్లమందలో చంద్రబాబు పర్యటించారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా సీఎం వెళ్లి.. వారి కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'గత ఐదేళ్లు ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి. కనీసం నవ్వలేకపోయారు. ఇప్పుడు ఇంటింటికీ వచ్చి పింఛన్లు అందిస్తున్నాం. ఇంటి వద్ద కాకుండా ఆఫీస్‌లో ఇస్తే వెంటనే మెమో పంపిస్తా. ఫోన్లో జీపీఎస్ ద్వారా సమాచారం వస్తుంది. డ్రోన్లను కూడా సహాయ కార్యక్రమాల్లో వినియోగిస్తున్నాం. పేదవాళ్ల జీవితాల్లో వెలుగు చూడాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఐదు కోట్ల మంది ప్రజల కోసమే నేను కష్టపడుతున్నా. ఏ ఇంట్లో కష్టమొచ్చినా వాళ్ల ఇంట్లో నేనొక ప్రాణ స్నేహితుడి గా ఉండి వాళ్లను కాపాడుకుంటాను. నేను ఏం చేసినా అందరికీ న్యాయం జరగాలనేదే నా ఆలోచన. నాకు హైకమాండ్ ఎవరూ లేరు. ఐదు కోట్ల మంది ప్రజలే నాకు హైకమాండ్ ' అని చంద్రబాబు అన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని ఎప్పటికీ మరిచిపోలేమని చంద్రబాబు అన్నారు. 90 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సిద్ధాంతాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలని.. కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సామాజిక భద్రతా పింఛన్లను ఒక రోజు ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం ఉదయం పల్నాడు జిల్లా, నర్సరావుపేట మండలం యలమందల గ్రామంలో సీఎం చంద్రబాబు ఇంటింటికి వెళ్లి అర్హులైన లబ్ధిదారులకు ఫెన్షన్ పంపిణీ చేసారు. అనంతరం ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు.కాగా రాష్ట్రంలో మంగళవారం ఉదయం నుంచి ముమ్మరంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. 63,77,943 మందికి పింఛన్ల పంపిణీ కోసం రూ.2717 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. కొత్త సంవత్సరం నేపథ్యంలో 31వ తేదీనే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. జనవరి 1కి ముందే పేదల ఇళ్లల్లో పింఛను డబ్బు ఉండాలని ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టింది. మంగళవారం ఉదయం నుంచి ఇప్పటి వరకు 85.45 శాతం మందికి పింఛన్ల పంపిణీ పూర్తి చేశారు. ఉదయం 10 గంటలకు సమయానికే 53,22,406 మందికి రూ.2256 కోట్లు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లను జీయో ట్యాగింగ్ చేసి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు పరిశీస్తున్నారు. ఇళ్ల వద్దే పింఛన్లు ఇస్తున్నారా లేదా అనే విషయాన్ని జీయో ట్యాగింగ్ ద్వారా గమనిస్తున్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే పింఛన్లు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో జీయో ట్యాగింగ్ విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. కృష్ణా జిల్లా, గుడివాడ 11వ వార్డులో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫౌజ్ పింఛన్ల నగదు కూడా ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 'మీ కోసం మీ వెనిగండ్ల' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాము నిర్వహించారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. మంగళవారం తెల్లవారుజామున ఆరు గంటలకే పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్లు ఆయన అందజేశారు. న్యూ ఇయర్‌కు ఒకరోజు ముందుగానే ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందజేయడంతో పెన్షన్ దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు




## ఇస్రో ప్రయోగం విజయవంతంతో చంద్రబాబు హర్షం

అమరావతి,డిసెంబర్31(( విభారె), ): : ఇస్రో ప్రయోగించిన పీఎస్ఎల్వి-సి 60 మిషన్ మరో మైలురాయిని చేరుకోవడం పట్ల ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. కక్ష్యలో స్పేస్ డాకింగ్ ప్రయోగం విజయవంతం అవడం ఆర్బిటాల్ డాకింగ్‌లో భారతదేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేస్తోందన్నారు. ఇది మానవ సహిత అంతరిక్ష యానానికి, ఉపగ్రహాల మెయింటినెన్స్‌కు ఈ ప్రయోగం ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. ఈ మిషన్ సక్సెస్ కావడంతో చంద్రయాన్ 4, చంద్రుని నమూనాలతో తిరిగి రావడం, భారతీయ అంతరిక్ష స్టేషన్ వంటి లక్ష్యాలకు మరింత చేరువ చేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.


## రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించావు.. ఏపీ సీఎం చంద్రబాబును నిలదీసిన గుడివాడ అమర్‌నాథ్

విజయవాడ, డిసెంబర్ 31 ( విభారె) ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. రూ.931 కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా నిలిచినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఇచ్చిన నివేదికపై పలు ప్రశ్నలు సంధించారు. రెండెకరాల నుంచి వందల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. తన ఆస్తులపై చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తమ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో మూడు లక్షల కోట్ల అప్పు చేస్తే.. వచ్చిన ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వం లక్షా 12 వేల కోట్ల అప్పు చేసిందని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. రాష్ట్రం శ్రీలంక అయిపోయిందని గగ్గోలు పెట్టిన చంద్రబాబు నేడు రాష్ట్రాన్ని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో 400 కోట్లు ఉంటే దేశంలోనే ధనిక సీఎం వైఎస్ జగన్ అని ప్రచారం చేశారని గుడివాడ అమర్‌నాథ్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు. రెండెకరాలతో వెయ్యి కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ఆస్తుల పక్కన ఇంకా ఒకటో రెండో సున్నాలను ఏడీఆర్ మరిచిపోయి ఉంటుందని ఎద్దేవా చేశారు. ఉంగరాలు, వాచీ, ఫోన్ పెట్టుకోనంత మాత్రన ఏపీ సీఎం చంద్రబాబు దగ్గర ఆస్తులు లేవంటే ప్రజలు నమ్మరని విమర్శించారు.వైసీపీకి ఈ ఏడాది చేదు జ్ఞాపకాలు ఇచ్చిందని గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఎన్నికల ఫలితాలు ఎన్నో పాఠాలు నేర్పించాయని తెలిపారు. పార్టీని, నిర్ణయాలను సమీక్షించుకునే అవకాశం కల్పించాయని చెప్పారు. ప్రజలు తీసుకున్న నిర్ణయం మంచిదే అనిపించేలా ఈ కూటమి పాలన లేదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. ఈ ఏడాది వైసీపీ, కూటమి ప్రభుత్వాల మధ్య ప్రజలు వ్యత్యాసం చూశారని గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ప్రజలను నమ్మించి మోసం చేసిన పార్టీ కూటమి పార్టీ అని.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీ వైసీపీ అని తెలిపారు. కూటమి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, అన్నదాత సుఖీభవ పథకాల ఊసే లేదని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఒక్కో మహిళకు రూ.1500 ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజల ఆర్థిక శక్తి క్షీణించిపోయిందని అన్నారు. చివరికి దేవుడి గుడిలోని హుండీలో కూడా డబ్బులు వేయలని దుస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ఇంతకీ చంద్రబాబు తెచ్చిన లక్ష కోట్ల అప్పు అంతా ప్రజలకూ చేరక, ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని కూడా అక్కడికి ఎంపీకి తెలియదట అని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ నిర్దేశకత్వంలో ప్రజా వ్యతిరేక పాలనపై వైసీపీ పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.



# రేషన్ బియ్యం మాయం కేసులో నిందితుడిగా పేర్ని నాని

**హైకోర్టును ఆశ్రయించిన మాజీ మంత్రి**




విజయవాడ, డిసెంబర్ 31( విభారె) గోదాముల్లో నిల్వ ఉంచిన రేషన్ బియ్యం మాయం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మాజీ మంత్రి పేర్ని నాని పేరు చేర్చారు పోలీసులు. బియ్యం మాయం కావడంపై నలుగుర్ని అరెస్ట్ చేసిన పోలీసులు తాజాగా పేర్ని నానిని ఏ6గా చేర్చారు. ఇదివరకే కేసులో ఏ1గా ఉన్న పేర్ని నాని భార్య పేర్ని జయసుధ అరెస్ట్ కాకుండా ముందస్తు బెయిల్ తీసుకున్నారు. పేర్ని నాని ఏపీ హైకోర్టులోలంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ముందస్తు బెయిల్ కోరుతూ లంచ్ మోషన్ పిటిషన్ వేశారు.పేర్ని ఫ్యామిలీకి చెందిన గోదాములలో పౌరసరఫరాల శాఖకు చెందిన రేషన్ బియ్యం మాయం కావడంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ కేసులో నలుగురు నిందితుల్ని పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. ౦2 మానస తేజ, సివిల్ సప్లయిస్ అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, రైస్ మిల్లర్ ఆంజనేయులు, లారీ డ్రైవర్ మంగారావులను పోలీసులు అరెస్ట్ చేసి సోమవారం రాత్రి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. వీరికి 12 రోజులపాటు రిమాండ్ విధించగా మచిలీపట్నం జైలుకు తరలించారు నోలీసులు. ఈ కేసులో ఏ1గా ఉన్న పేర్ని నాని భార్య పేర్ని జయసుధ హైకోర్టును ఆశ్రయించడంతో ఆమెకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణకు సహకరించాలని లేనిపక్షంలో చర్యలు ఉంటాయని కోర్టు ఆదేశాలలో పేర్కొంది.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక దృష్టిసారించిన విషయాలలో రేషన్ బియ్యం పక్కదారి పట్టడం, విదేశాలకు ఏపీ నుంచి తరలించడం. పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ సైతం పలుచోట్ల తనిఖీలు చేసి అక్రమాలను బయటపెట్టారు. గత ఐదేళ్ల మాదిరిగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని సైతం రైస్ మిల్లర్లు, గోదాం యజమానులను హెచ్చరించారు. ఈ క్రమంలో కొన్ని రోజుల కింద కాకినాడ పోర్టులో స్టెల్లా అనే విదేశీ నౌకలో టన్నుల కొద్దీ రేషన్ బియ్యాన్ని గుర్తించి ఆపేశారు. ఇటీవల ఆ బియ్యాన్ని అన్ లోడింగ్ ప్రక్రియ పూర్తిచేశారు.గోదాముల్లో నిల్వ ఉంచిన బియ్యం సమాచారం తెలిసేందుకు పౌరసరఫరాల శాఖ యాప్ లాంచ్ చేసింది. అందులో వివరాలు ఎలా నమోదు చేయాలో గోదాం యజమానులు, సిబ్బందికి శిక్షణ సైతం ఇచ్చారు. ఆ మరుసటి రోజే తమ గోదాముల్లో బియ్యం కొంత తగ్గిందని, అందుకు లెక్కగట్టి చెబితే డబ్బులు చెల్లిస్తామని పేర్ని జయసుధకు చెందిన గోదాము నుంచి లేఖ వచ్చింది. మొదట గోదాములో 3000 బస్తాలు కనిపించడం లేదనుకున్నారు, చివరికి 7 వేలకు పైగా బస్తాలు లేవని తేల్చారు. పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టించారని, అధిక ధరలకు అమ్ముకున్నారన్న ఆరోపణలు రావడంతో అధికారి ఫిర్యాదుతో పేర్ని జయసుధపై కేసు నమోదు పేర్ని కిట్టుకు సైతం నోటీసులు జారీ చేశారు. ఎవరూ విచారణకు మాత్రం హాజరుకాలేదు. మిస్సింగ్ బియ్యానికి జరిమానాతో కలిపి రూ. కోటి 74 లక్షలకుపైగా చెల్లించారు. కానీ తప్పు చేసి డబ్బులు చెల్లించడం సరిదకాదని పోలీసులు చర్య తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పేర్ని నాని ప్రచా రం జరగగా.. మీడియా ముందుకు వచ్చిన మాజీ మంత్రి తాను ఎక్కడికి పోలేదన్నారు. ఆడవారిపై కేసులు పెట్టి వారిని ఇబ్బంది పెట్టడం సరికాదని, రాజకీయంగా కక్ష ఉంటే తనను ఏమైనా చేసుకోవాలన్నారు.

# 4న తెలంగాణ కేబినేట్ భేటీ

**రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ**
**యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం**
**సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ**

హైదరాబాద్,డిసెంబర్31 ( విభారె) : తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు,కొత్త రేషన్ కార్డులు,టూరిజంపాలసీపైచర్చించేఅవకాశముంది. సం క్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయా లన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించను న్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు. కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు.

# సంపాదకీయం

బుధవారం 01-01-2025

## కొత్త ఆశలతో స్వాగతం పలకండి...

క్యాలెండర్ మారిపోయింది... కొత్త క్యాలెండర్ వచ్చేసింది.. కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టేశాం,,,. 2024కి వీడ్కోలు పలికి.. సరికొత్త ఆశలతో 2025ను ఆహ్వానించాము..గడిచిన క్షణాల నుంచి మంచిని తీసుకొని రాబోయే కాలం లో విజయాల వైపు నడిచేందుకు న్యూ ఇయర్ తీర్మానాల్లో భాగంగా వారి డైరీలో ప్రణాళికలు రాసుకుంటున్నారు.ఇప్పటి వరకు చేయాలనుకున్నవి చేయలేకపోవడానికి కారణాలను పరిశీలించుకొని ఇకపై వచ్చే రోజుల్లో అన్ని సక్రమంగా చేసుకునేలా తమ కు తాము సూచనలు చేసుకుంటున్నారు. కొందరు రోజూ ఉదయం వాకింగ్ చేయడం, ఇంకొందరు జిమ్‌కు వెళ్లడం, మరికొందరు పుస్తకాలు చదవడం, కొత్త భాషలు నేర్చుకోవడం, ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వడం తదితర లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కొత్త ఏడాది.. కొత్తగా స్టార్ట్ చేయాలి. అలవాట్లు, అభిరుచుల విషయంలోనూ కొన్ని రిజల్యూషన్స్ తీసుకోవాలి. అప్పుడే మన జీవితం కూడా కొత్తగా ఉంటుంది. వ్యక్తిగతంగానూ కొన్ని విషయాల్లో నియమాలు పెట్టుకోవాలి. లేదంటే కొత్త అనుకుంటూనే పాత రోతలోనే మిగిలిపోతాం. అందుకే మీలోని చెడును వదిలిపెట్టేయాలనే నియమం పెట్టుకోండి. రాబోయే ఏడాది దాన్ని సాధించడం కోసం కష్టపడాలి. వాటిని ఏదో రెండు మూడు రోజులు కాకుండా.. మీ మాటే శాసనంగా నిరంతరం ఫాలో అయితే మీకు మంచిది. మీ న్యూ ఇయర్ రిజల్యూషన్స్ మీ వ్యక్తిగత వృద్ధి కోసమే కాకుండా సమాజానికి కూడా ఉపయోగపడేలా చూసుకోండి.మీ ప్రియమైనవారితో మీ సంబంధాలను పెంచుకోండి. వారికి ప్రాధాన్యం ఇవ్వండి. మీకు విలువ ఇస్తున్నారు కదా అని వారిని లైట్ తీసుకోకండి. మీ కుటుంబం, స్నేహితులు లేదా సహోద్యోగులు కావచ్చు. వారితో మంచి రిలేషన్ ఏర్పరచుకోవడానికి సమయాన్ని, కృషిని పెట్టుబడిగా పెట్టడానికి ప్రయత్నించండి. ఇది మీ బంధాన్ని బలోపేతం చేస్తుంది. మీ మానసిక శ్రేయస్సుకు సానుకూలంగా దోహదం చేస్తుంది.కొత్త విషయాలను అన్వేషించడానికి, ప్రయత్నించడానికి, కొత్త అనుభవాలను పొందడానికి ట్రై చేయండి. ఇది జీవితానికి గొప్ప అనుభవాన్ని అందిస్తుంది. కంఫర్ట్ జోన్‌ను దాటి కొత్తదనం కోసం తలుపులను తెరిచి ఉంచండి. కొత్త అభిరుచిని కనుగొనండి. కొత్త విషయాలు తెలుసుకోండి. దానికోసం రీసెర్చ్ చేయండి. ఇది మీకు సబ్జెక్ట్ పెరిగేలా చేస్తుంది. అప్పుడు మీ మీద మీకు నమ్మకం పెరుగుతుంది.ఈ ఆధునిక జీవితంలో పర్యావరణంపై ఎవరూ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ప్రయత్నం చిన్నదైనా పర్యావరణంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. అలాగే మీ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను మంచి కోసం ఉపయోగించండి. ఆన్‌లైన్‌లో ఉన్నవన్నీ నిజం కాదని గుర్తుంచుకోండి. అందులోని మంచిని మాత్రమే స్వీకరించాలి. మంచి కంటెంట్‌ను మాత్రమే షేర్ చేయండి. వీలైతే సోషల్ మీడియా తక్కువగా వాడండి.జీవితంలో ఎల్లప్పుడూ ఆరోగ్యమే మీ ప్రాధాన్యతగా ఉండాలి. వచ్చే ఏడాది సమతుల్యమైన, మరింత అనుకూలమైన జీవనశైలిని అనుసరించడానికి ప్రయత్నించండి. వ్యాయామం కోసం ఓ అరగంట కేటాయించండి. మీ మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. ఇది మీ శరీరంలో శ్వాస నియంత్రణ, జ్ఞాపకశక్తి మెరుగుపరుస్తుంది. అలాగే ఆర్థికంగా నిలదొక్కుకోవడం తప్పనిసరి. ఇందుకోసం ఖర్చులను తగ్గించుకోండి. కష్టపడి పని చేయాలి, లక్ష్యాల కోసం నిజాయితీగా ప్రయత్నించాలి. వ్యూహాత్మక ఆర్థిక నిర్ణయాలు తీసుకోవాలి. కుటుంబ సభ్యుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా పొదుపు, ఖర్చు గురించి తెలియజేయండి. కొన్ని స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. సంపద పెరుగుతుందనుకునే విషయాల్లో పెట్టుబడులు పెట్టండి.మరో ముఖ్యమైన విషయం కొత్త ఏడాది అంటే పార్టీలు మాత్రమే కాదు. మత్తులో ఊగిపోవడం అంతకన్నా కాదు. రాబోయే ఏడాది జీవితం ఎంత అందంగా ఉండాలని మీరు కోరుకున్నా? మీ చుట్టూ ఉన్న పరిస్థితులు అందుకు దోహదపడాలి. చుట్టూ చీకట్లు అలముకుని ఉంటే మీరొక్కరే వెలుగులో బతకడం అసాధ్యం. కనుక సమాజాన్ని పట్టిపీడుస్తున్న అంధకారాన్ని పారద్రోలడం కూడా మన లక్ష్యాల్లో ఓ భాగంగా ఉండాలి. ఈ ఏడాదిలోనైనా ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేస్తామంటూ.. సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెడుతుండటం విశేషం.

# పాలమూరు కాంగ్రెస్ అధ్యక్షుడు ఎవరు...


మహబూబ్ నగర్, డిసెంబర్ 31, (న్యూస్ పల్స్) మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకం కోసం టీ పీసీసీ అన్వేషణ మొదలుపెట్టింది. ప్రస్తుత జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న మధుసూదన్ రెడ్డి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. మధుసూదన్ రెడ్డి అధ్యక్ష పదవికి ఎన్నికై రెండేళ్లు గడిచిపోవడం, ఆయన ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో జిల్లా అధ్యక్షుడు నియామకం కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కసరత్తులు మొదలుపెట్టినట్టు తెలుస్తుంది. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని ఆధిక్యాన్ని చాటింది. మొత్తం 14 సీట్లలో 12 చోట్ల విజయం సాధించింది.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న మధుసూదన్ రెడ్డి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించారు. జిల్లాలోని మహబూబ్ నగర్, దేవరకద్ర, జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీనే గెలిచింది. డిసిసి అధ్యక్షుడిగా ఎన్నికైన మధుసూదన్ రెడ్డి ఆ పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేకూర్చాడని టాక్ కూడా ఉంది. ఇక మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని జడ్చర్ల , మహబూబ్ నగర్ , దేవరకద్ర మూడు నియోజక వర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు . ఇలాంటి సమయంలో ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటూ అందరినీ సమన్వయ పరుస్తూ, ప్రతిపక్షాలు ప్రభుత్వం పై చేసే విమర్శలను తిప్పికొడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, పార్టీని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళగలిగే, సమర్దుడైన సత్తా గల నాయకుడి కోసం టీ పీసీసీ వెతుకుతున్నట్లు సమాచారం.ముప్పై ఏండ్ల నుంచి పార్టీకి విధేయతగా పనిచేస్తూ, పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా, కష్టాల్లో, నష్టాల్లో పార్టీనే అంటిపెట్టుకుని ఉన్న అనేకమంది పార్టీ సీనియర్ నాయకులు అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. ఈ పదవిని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలలోని పార్టీ ప్రముఖులు పలువురు ఆశిస్తుండడంతో పార్టీ అధిష్టానానికి అధ్యక్షుడి ఎంపిక ఓ సవాల్ మారింది. పదవిని ఆశిస్తున్న వారంతా అంగబలం, అర్థబలం ఉన్న వారే కావడంతో అందరినీ మెప్పించి, ఒప్పించి వారిలో ఒక్కరిని అధ్యక్షుడిగా ఎంపికచేయడం పీసీసీకి తలకు మించిన భారంగా మారిందట.మహబూబ్ నగర్ జిల్లాలో గల ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులనే జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని అధిష్ఠానం పై ఒత్తిడి పెంచుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో ఓటు బ్యాంకు ఉన్న మూదిరాజ్ సామాజిక వర్గంలో బలమైన నాయకుడు సంజీవ్ ముదిరాజ్, ఎన్పీ వెంకటేష్, జిల్లాలో పెద్ద సంఖ్యలో ఉన్న ముస్లిం వర్గంలోని జహీర్ అక్తర్, రబ్బానీ, సిరాజ్ ఖాద్రీ ల పేర్లు కూడా బలంగానే వినిపిస్తున్నాయి. కాగా, ఇప్పటికే పార్టీ అధిష్ఠానం, కొన్ని పరిశీలన చేస్తున్నట్లు తెలుస్తోంది. మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలతో టీపీసీసీ చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది.మొత్తంగా డీసీపీ నుంచి ఆరడజను మంది నేతలు పోటీ పడుతుండటంతో.. పార్టీ హైకమాండ్ ఎటు తేల్చుకోలేక పోతుదంట. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ డీసీసీ పదవి విషయంలో నేతల నుంచి అసంతృప్తు జ్వాలలు ఎగిసిపడకుండా బంతిని ఎమ్మెల్యేల కోర్టులోనే వదిలేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఆ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో డీసీసీ పీఠంపై కూర్చునే నేతలేవరో తెలియాలంటే మరికొంత కాలం ఆగాల్సిందే అంటున్నారు.

## నిన్న మద్యం ఆదాయం రూ. 402 కోట్ల 62 లక్షలు.. ఇవాళ మరింత పెరగనున్న లిక్కర్ అమ్మకాలు



హైదరాబాద్ : న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది.అర్ధరాత్రి వరకు మద్యం షాపులు ఓపెన్‌డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## దక్షిణ కొరియా అధ్యక్షుడికి షాక్.. అరెస్ట్ వారెంట్ జారీచేసిన కోర్టు




సియోల్: దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఎమర్జెన్సీ వివాదం నేపథ్యంలో ఇప్పటికే అభిశంసనను ఎదుర్కొంటున్న ఆయనకు అక్కడి కోర్టు షాక్ ఇచ్చింది. దేశంలో మార్షల్ లా విధించిన కేసులో అరెస్టు చేసేందుకు వారెంట్ జారీ చేసింది. యోల్‌ను అదుపులోకి తీసుకుని, ఆయన కార్యాలయంలో సోదాలు చేసేందుకు న్యాయస్థానం అనుమతిచ్చిందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. దీంతో యోల్‌ను త్వరలోనే అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.ఈ నెల 3న దేశంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు యోల్ ప్రకటించడం సంచలనం రేపింది. ప్రస్తుతం ఈ కేసులో అధ్యక్షుడిని పోలీసులు, రక్షణ మంత్రిత్వ శాఖ, అవినీతి నిరోధక శాఖల అధికారులతో కూడిన సంయుక్త బృందం విచారిస్తున్నది. కాగా, ఇప్పటికే ఈ కేసులో మూడుసార్లు పిలిచినప్పటికీ యోల్ విచారణకు హాజరుకాకపోవడంతో అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు కోర్టును కోరారు. దీంతో పోలీసుల విజ్ఞప్తిని కోర్టు అంగీకరించింది. విచారణలో నేరం రుజువైతే ఆయనకు జీవిత ఖైదు లేదా మరణశిక్ష విధించే అవకాశం ఉన్నది.కాగా, డిసెంబర్ 14న దేశంలో మార్షల్ విధించినందుకు ఆయన వ్యతిరేకంగా విపక్షాలు నేషనల్ అసెంబ్లీలో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. దీనికి అనుకూలంగా 204 మంది ఓటువేయగా, 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. అప్పటి నుంచి యూన్? అధికారాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అయితే యూన్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించాలా లేదావద్దా అనే అంశాన్ని రాజ్యాంగ న్యాయస్థానం నిర్ణయిస్తుంది. అభిశంసన తీర్మానాన్ని కోర్టు 180 రోజుల్లోగా పరిశీలిస్తుంది. ఆయనను పదవి నుంచి తొలగించాలని ఆదేశిస్తే, 60 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

## వేసిన పదిరోజులకే కుంగిపోయిన డ్రైనేజీ స్లాబులు


యాదాద్రి,యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఫ్లైఓవర్ పనుల్లో భాగంగా సర్వీస్ రోడ్డు విస్తరణ లో వేసిన డ్రైనేజీ స్లాబ్ పనుల్లో నాణ్యత లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్కనాయి. డ్రైనేజీ స్లాబ్లు వేసి పది రోజులు గడవకముందే డీసీఎం ఎక్కడంతో పూర్తిగా పాడైపోయాయి. నాసిరకం పనుల కారణంగానే రోడ్డు కుంగిందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు క్రేన్ సహాయంతో డిసిఎం తొలగించారు.

## ఈ ఏడాదంతా దురదృష్టకరమే.. రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పిన మణిపూర్ సీఎం



న్యూఢిల్లీ: ఈశాన్య రాష్ట్రం మణిపూర్ రావణకాష్టంలా రగులుతున్న విషయం తెలిసిందే. రెండు జాతుల మధ్య వైరంతో ఏడాదిన్నరగా అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరిగిన దురదృష్టకర పరిణామాలపై ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ తాజాగా స్పందించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పారు. 2025లో రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొంటాయని ఆశిస్తున్నట్లు చెప్పారు.'ఈ సంవత్సరం మొత్తం చాలా దురదృష్టకరంగా సాగింది. గతేడాది మే 3 నుంచి నేటి వరకు రాష్ట్రంలోని పరిణామాల విషయంలో ప్రజలకు నేను క్షమాపణ చెప్పాలనుకుంటున్నాను. చాలా మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. ఇళ్లను కోల్పోయారు. అందుకు నేను చింతిస్తున్నాను. క్షమాపణలు కోరుతున్నాను. అయితే గత నాలుగు నెలలుగా శాంతి భద్రతల పురోగతిని చూసిన తర్వాత 2025 నాటికి రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొంటాయని నేను భావిస్తున్నాను' అని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటి వరకూ జరిగిన తప్పులను క్షమించి.. మణిపూర్‌లోని 35 తెగలు కలిసి సామరస్యంగా జీవించాలని విజ్ఞప్తి చేశారు.ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో గత మే నెలలో చెలరేగిన ఘర్షణలు యావత్ దేశాన్ని కలవరపరిచాయి. మైతీలకు రిజర్వేషన్ల అంశంపై కుకీలు, మైతీల మధ్య చిచ్చు రేగింది. రెండు జాతుల మధ్య వైరం హింసాత్మకంగా మారింది. ఇద్దరు మహిళలను కొందరు వ్యక్తులు నగ్నంగా ఊరేగించిన ఘటన దేశ ప్రజలనుగ్ర్భాంతికి గురిచేసింది. పార్లమెంట్‌ను కూడా ఈ అంశం కుదిపేసింది. ఈ హింసాత్మక ఘటనల్లో 200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 50 వేల మందికిపైగా నివాసాలను కోల్పోయారు.


## కేటీఆర్‌పై 409 సెక్షన్ అమలు చేస్తే.. దేశంలో గందరగోళం నెలకొనే ఛాన్స్ : అడ్వకేట్ సిద్ధార్థ్ దవే



హైదరాబాద్ : ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంపై హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై జస్టిస్ లక్ష్మణ్ బెంచ్ విచారణ జరుపుతుంది. ఈ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తరపున అడ్వకేట్ సిద్దార్థ్ దవే వాదనలు వినిపించారు. లంచ్ సమయానికి కేటీఆర్ తరపు అడ్వకేట్ వాదనలను కోర్టు విన్నది. ఇప్పుడు ఏసీబీ తరపు న్యాయవాది వాదనలు కొనసాగుతున్నాయి. కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై ఏసీబీ డీఎస్పీ కౌంటర్ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్‌పై ఉన్న నాట్ టు అరెస్ట్ ఎత్తివేయాలని ఏసీబీ కోరింది. నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు.కోర్టులో కేటీఆర్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు ఇలా కొనసాగాయి. కేటీఆర్ ఫైల్ పైన సంతకం పెట్టాడని కేసు పెడితే దేశంలో ఇక ఏ మంత్రి కూడా ఫైల్ మీద సంతకాలు చేయరు. కేటీఆర్‌పై 409 సెక్షన్ అమలు చేస్తే దేశంలో గందరగోళం నెలకొనే ఛాన్స్ ఉంటుంది. బాంబే హైకోర్టులో ఇప్పటివరకు విచారణ జరిగిన కేసుల ఉదాహరణలు ఎన్నో మీకు అందజేయగలను. పర్మిషన్ తీసుకోలేదన్న విషయానికి సెక్షన్ 405 వర్తించదని అడ్వకేట్ సిద్దార్థ్ దవే కోర్టుకు తెలిపారు.ఒక మంత్రిగా కేటీఆర్ నిర్ణయం తీసుకున్న బ్యాంకింగ్ ఛానల్స్ ద్వారానే నిధులు ఆర్గనైజింగ్ టీంకు ట్రాన్స్‌ఫర్ అయ్యాయి. ఏసీబీ చెపుతున్న రూ.8 కోట్లు కూడా కేటీఆర్ ఖాతాలోకి వెళ్లవు అని.. అవి కూడా నిర్వహకుల ఖాతాలోకి వెళ్తాయని వాదనలు వినిపించారు సిద్ధార్థ్ దవే.ఇక డబ్బులు చేరిన సంస్థను నిందితుడిగా చేర్చలేదు అని అడ్వకేట్ సిద్ధార్థ్ దవే కోర్టుకు తెలిపారు. విదేశీ సంస్థ పేరు ఏంటని హైకోర్టు ప్రశ్నించింది. దీంతో ఎఫ్ఈవో వివరాలను సిద్ధార్థ్ దవే కోర్టుకు సమర్పించారు. ఈ కేసులో కేటీఆర్‌కు 13(1)(జీ) సెక్షన్ అసలు వర్తించదు. ఈ డబ్బుల ద్వారా లబ్ధి పొందింది కేటీఆర్ కాదు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నప్పుడు పాలసీ నిర్ణయాలు తీసుకోకూడదు కానీ ఇక్కడ ముందుగానే ఉన్న అగ్రిమెంట్ ఇంప్లిమెంట్ చేశాము. ఇక్కడ థర్డ్ పార్టీ లబ్ధి పొందింది అని చెప్తున్నారు కానీ థర్డ్ పార్టీ ఎవరో ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా చెప్పలేదు అని కేటీఆర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు.ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయ్యాయి అన్నది అవాస్తవం. అప్పటి మున్సిపల్ మంత్రిగా ఆయన ముందు పెట్టిన ఫైల్‌పై సనీతకం చేసినందుకు నిందితుడుగా చేర్చారు. ఈ మొత్తం వ్యవహారంలో కేటీఆర్ లబ్ధి పొందలేదు. అగ్రిమెంట్ చేసుకుంటే తప్పు ఎలా అవుతుంది. విదేశీ సంస్థతో అగ్రిమెంట్ చేసుకోవద్దు అని నిబంధన ఉందా? అలా నిబంధన ఉంటే కేటీఆర్ తప్పు చేసినట్టు.. కానీ ఇక్కడ అగ్రిమెంట్ చేసుకుంటే తప్పు ఎలా అవుతుంది అని అడ్వకేట్ సిద్ధార్థ్ దవే వాదించారు.

## మన్మోహన్ సింగ్‌కు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్ నివాళి

హైదరాబాద్ : మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి పట్ల బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు మన్మోహన్ సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు.



ఢాకాలోని భారత హైకమిషన్‌ను సందర్శించిన యూనస్.. అక్కడ మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. అనంతరం అక్కడి సంతాప పుస్తకంలో సంతాప సందేశాన్ని కూడా రాశారు.మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈనెల 26న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో శనివారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. కేంద్రం అధికార లాంఛనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలికింది. మన్మోహన్ పెద్ద కూతురు ఉపిందర్ సింగ్ తన తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఆయన అస్తికలను కుటుంబ సభ్యులు యమునా నదిలో కలిపారు. మజ్ను కా తిలా గురుద్వారా సమీపంలోని అష్ట్ ఘాట్ వద్ద సిక్కు సంప్రదాయాలను అనుసరించి ఆదివారం ఆయన అస్తికలను నదిలో నిమజ్జనం చేశారు.

# నదుల అనుసంధానంపై ప్రధాన గురి....

విజయవాడ, డిసెంబర్ 31, : ఏటా వరదల సమయంలో సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. గోదావరి నదిలో కడలి పాలవుతున్న వేలాది టిఎంసీల నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం ద్వారా కరవు పారద్రోలాలని యోచిస్తోంది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి...రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రణాళికలను అమలు చేయబోతున్నారు.గోదావరి జలాలను బనకచర్లకు తరలించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్‌లో పది సూత్రాల్లో నీటి భద్రతకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు.ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవరకూ సీమకు నీళ్లివ్వాలనే ఆలోచన ఎవరూ చేయలేదు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో ఒక ఒప్పందం జరిగిందని, ఆ సందర్భంలో శ్రీశైలం నుంచి తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా తమిళనాడుకు కెనాల్ నీరివ్వడానికి తాను సిద్ధంగా ఉన్నామని అన్నారని గుర్తు చేశారు. తెలుగుగంగ ద్వారా రాయలసీమ, తమిళనాడుకు నీరిచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ, ఏపీలో ఉన్న 90 శాతం ప్రాజెక్టులు ప్రారంభించి పూర్తిచేసిన ఘనత టీడీపీది. గండికోట, కండలేరు, సోమశిల ఇలా అనేక ప్రాజెక్టులు నిర్మించాం. 2014 రాష్ట్ర విభజన సమయంలో నాటి కేంద్ర ప్రభుత్వం పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. తెలంగాణలోని 7 మండలాలను ఏపీకి ఇస్తేనే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ప్రధాని మోదీకి చెప్పగా 7 మండలాలను ఏపీలో కలుపుతూ ఆర్డినెన్స్ తెచ్చారు. నీటి విషయంలో ఎన్టీఆర్ ముందుచూపుతో ఆలోచన చేశారు. వెలుగొండ ప్రాజెక్టుకు పునాదిరాయి వేశాను. ఉత్తరాంధ్రలో తోటపల్లి ప్రారంభించి పూర్తిచేశానన్నారు.గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా పోయే 3 వేల టీఎంసీల నీటిలో 300 టీఎంసీల నీటిని ఒడిసిపట్టడమే ఈ ప్రాజెక్టు చేపట్టడం వెనుక ముఖ్య ఉద్దేశమని వివరించారు.ప్రాజెక్టు పూర్తైతే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుంది. మూడు దశల్లో బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు చెప్పారు. పోలవరం నుంచి కృష్ణా నదికి నీరు మళ్లించడం మొదటి దశ కాగా, రెండోదశలో బొల్లాపల్లి జలాశయం నిర్మించి నీళ్ల తరలిస్తామన్నారు.మూడోదశలో బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్లకు నీటిని మళ్లిస్తాము. గోదావరి నీటిని కృష్ణా నదికి దాని నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు తరలిస్తాము. ఈ ప్రాజెక్టు పూర్తైతే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. పెన్నా నది ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ప్రకాశం జిల్లాలో కరవును అరికట్టవచ్చున్నారు.వర్షపాతం ఎక్కువగా ఉన్నా నీటి కొరత ఉందని రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కరవు వల్ల సాగు దెబ్బతింది. సకాలంలో నీళ్లు ఇవ్వగలిగితే రాయలసీమను రతనాలసీమగా మార్చవచ్చు. గతంలో అనంతపురంలో అతి తక్కువ తలసరి ఆదాయం ఉండేది. మా ప్రభుత్వంలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడంతో తలసరి ఆదాయం 4-5 శాతానికి చేరింది. పట్టిసీమ రాకతో సకాలంలో పంట చేతికి అందుతోంది. 1970లో 371 టీఎంసీల నీరు 1994లో 5,959 టీఎంసీ నీరు 2024లో 4,114 టీఎంసీల నీరు సముద్రంలోకి పోయిందని వివరించారు.ఈ 50 ఏళ్లలో సగటున యేడాదికి 3 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి వృధాగా సముద్రంలోకి వెళ్తోంది. ఈసారి వరుణుడు కరుణించడం, ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతగా పనిచేయడంలో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లలో కలిపి 983 టీఎంసీలు నీటి నిల్వ ఉందని ప్రస్తుతం రిజర్వాయర్ల నీటి సామర్థ్యం 729 టీఎంసీలుగా ఉందన్నారు. నదుల అనుసంధానం చేసి ఎక్కడికక్కడ రిజర్వాయర్లు కడితే రాష్ట్రంలో నీటి సమస్య అనేదే ఉండదన్నారు.డెల్టాకు ... రాయలసీమకురాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్ల కు తరలించడమే మార్గం అని ముఖ్యమంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగా గోదావరి వరద జలాలను తరలించడం ద్వారా రాష్ట్రానికి జలహారం కింద అన్ని ప్రాంతాల నీటి అవసరాలు తీర్చనున్నారు. పోలవరంతో పాటు కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక 6 నెలలుగా దీనిపై విస్తృత కసరత్తు చేస్తున్న ప్రభుత్వం...ప్రాజెక్టును కార్యరూపం ఇచ్చే విషయంలో కీలక అడుగులు వేస్తోంది. ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.బనకచర్ల ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమలకు మేలు జరగబోతోంది. ప్రాజెక్టు పూర్తి అయితే 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదాపు 20 టిఎంసిల నీటిని వినియోగించవచ్చు.ఎగువున ఉన్న ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నదికి తగిన విధంగా నీటి ప్రవాహాలు రావడం లేదు. మరో వైపు గోదావరి నదిలో ప్రతి ఏడాది వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటిలో కనీసం 280 టిఎంసిల నీటిని వరద సమయంలో వినియోగించుకోవాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు.మొదట గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. 200 టిఎంసిల సమర్థ్యంతో బొల్లాపల్లిలో రిజర్వాయర్ నిర్మిస్తారు. అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు.బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, ౹ాఖీఃఅ, నిప్పుల వాగుకు నీళ్ళు వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు.ఈ ప్రాజెక్టు పూర్తైతే ఎంత దుర్భర పరిస్థితులున్నా సీమ జిల్లాలకు, పెన్నా ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కరువు ప్రాంతంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టు నీటి అసవరాలను కూడా తీర్చుతుంది. గోదావరిలో వరద సమయంలో 280 టిఎంసిల నీటిని సీమకు తరలిస్తారు.పోలవరం ప్రాజెక్టు ఎగువ నుంచి రోజుకు మూడు టిఎంసి నీటిని తరలిస్తారు. ఒక టిఎంసి నీళ్లు కృష్ణా డెల్టాకు ఇస్తారు. అంటే 280లో కనీసం 80 టిఎంసిల నీరు కృష్ణా డెల్టాకు కేటాయిస్తారు. ఈ స్థాయిలో నీటిని గోదావరి నుంచి తరలించాలంటే పోలవరం కుడికాలువ సామర్థ్యాన్ని పెంచాల్సి ఉంటుంది. పోలవరం కుడికాలువను 17 వేల క్యూసెక్కుల సామర్థ్యం నుంచి 28 వేల నుంచి 30 వేల క్యూసెక్కులకు పెంచుతారు.అదే విధంగా తాడిపూడి లిఫ్ట్ స్కీమ్ కాలువ సామర్థ్యాన్ని కూడా 1500 క్యూసెక్కుల నుంచి 10 వేల క్యూసెక్కులకు పెంచి నీటిని తరలిస్తారు. కేవలం గోదావరి కి వరదల సమయంలోనే నీటిని తీసుకోవడం ద్వారా....సముద్రంలో వృధాగా పోయే నీటిని మాత్రమే తీసుకోవడం ద్వారా గోదావరి డెల్టాకు ఈ కొత్త ప్రాజెక్టు వల్ల నీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 వేల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది. 54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్టు భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది.రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయం పై విన్నవించారు. సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టుకు అనుమతులు పొంది, టెండర్ల ప్రక్రియ పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు.రాష్ట్ర ప్రజల అవసరాల దృష్ట్యా అత్యంత వేగంగా, ప్రాధాన్యంతో ఈ ప్రాజెక్టు పూర్తి చెయ్యాలని భావిస్తున్నామని...అందులో భాగంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి అన్ని పనులు వేగంగా జరగాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తో పాటు ఇతర ఇరిగేషన్ శాఖ అధికారులు, సిఎంవో అధికారులు పాల్గొన్నారు.

## మఫ్టీలో ఉన్న ఎస్ఐ పై దాడి

కడప, డిసెంబర్ 31,ప్రజలకు అండగా నిలిచే పోలీసులపై దాడులు చేస్తున్నారు. శాంతి, భద్రతలను రక్షించే లక్ష్యంతో పని చేస్తోన్న వారిపై దారుణానికి పాల్పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు గ్రామీణ మఫ్టీలో ఉన్న ఎస్ఐ పై దాడి జరిగింది. డిసెంబర్ 29న జరిగిన ఈ సంఘటన ఆ ప్రాంతంలో కలకలం రేపింది. స్టేషన్ లోనే ఈ ఘటన చోటుచేసుకోవడం సంచలనం సృష్టించింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. స్టేషన్ లో మఫ్టీలో ఉన్న ఎస్ఐ మహమ్మద్ రఫీపై ఆదివారం అర్ధరాత్రి రాజుపాళేనికి చెందిన లింగమయ్య, అతని బంధువులు దాడి చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాజుపాళేనికి చెందిన చిన్న లింగమయ్య, హర్ష అనే ఇద్దరు యువకులు బైక్ పై బైపాస్ రోడ్డు దాటుతుండగా.. అంతలోనే ఆ మార్గంలో వచ్చిన కారును ఢీకొట్టింది. దీంతో కారులోని ప్రయాణికులు గాయపడ్డారు. అప్పుడే అటుగా వెళ్తున్న ఎస్ఐ మహమ్మద్ రఫీ ఈ ప్రమాదం చూశాడు. గాయపడ్డ వారిని తమ పోలీసు జీపులోనే ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నాడు. ఈ క్రమంలోనే కారు డ్రైవర్ కడపలోని కొండాయపల్లెకు చెందిన వెంకటరెడ్డిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు. రోడ్డు ప్రమాదాల ఘటనలపై కేసు నమోదు చేయడం, కారణమైన వ్యక్తులకు నోటీసులు ఇచ్చి పంపించడం సాధారణంగా జరిగే ప్రక్రియ. అదే తరహాలో స్పందించిన ఎస్ఐ ఎప్పటిలాగే ఈ ప్రమాదంపై కేసు నమోదు చేశాడు. కారు డ్రైవర్ వెంకటరెడ్డికి నోటీలు అందించి పంపించాడు.ఈ ఘటనతో అసహనానికి గురైన చిన్న లింగమయ్య బంధువులు ప్రమాదానికి కారణమైన కారును ధ్వంసం చేశారు. దీంతో కారు అద్దాలు పగిలిపోయాయి. అంతటితో ఆగకుండా అయితే యాక్సిడెంట్ చేసిన వ్యక్తికి నోటీసు ఇచ్చి పంపిస్తారా? అంటూ నేరుగా స్టేషన్ వద్దకు వెళ్లి తమ ప్రతాపం చూపించారు. ఠాణాలో విధుల్లో ఉన్న పోలీసులతో గొడవ పెట్టుకున్నారు. ఆ సమయంలో ఎస్ఐ మహమ్మద్ రఫీ లేడు. అప్పటికే ఇంటికి పోయాడు. కానీ ఎంత నచ్చజెప్పినా వారు వినకపోవడంతో పోలీస్ సిబ్బంది ఎస్ఐకి సమాచారమందించారు. దీంతో వెంటనే మఫ్టీలో పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఎస్ఐపై చిన్న లింగమయ్య అన్న లింగమయ్య ఎస్ఐపై దాడికి పాల్పడ్డాడు.అనంతరం లింగమయ్యతో పాటు శివ, ప్రవీణ్, రాము, మేరి, శాంతి మరికొందరు తన విధులకు ఆటకం కలిగించి దాడి చేశారని రెండో పట్టణ ఠాణాలో ఎస్ఐ ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై డీఎస్పీ భక్తవత్సలం గ్రామీణ ఠాణాకు చేరుకుని ఆరా తీశారు. ఎస్ఐతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేసినట్టు సీఐ యుగంధర్ వెల్లడించారు.

## రెండవ రోజు కొనసాగిన పోలీసు అభ్యర్థుల దేహ ధారుడ్య పరీక్షలు

ఏలూరు,ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంగళవారం పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహ ధారుడ్య పరీక్షలులను జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ప్రారంభించారు. ఫిజికల్ మెజర్మెంట్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. రా: శ్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా, సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీల పర్యవేక్షణ మరియు డ్రోన్ ను ఉపయోగించి పారదర్శకంగా, నిష్పక్షపాతముగా దేహ ధారుడ్య పరీక్షల నిర్వహణ ను కొనసాగిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

## వైకుంఠ ఏకాదశికి భారీగా ఏర్పాట్లు

తిరుమల, డిసెంబర్ 31, తిరుమలలో వైకుంఠ ఏకాదశికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సమయంలో అన్నిరకాల ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు టీటీడీ ఈవో స్పష్టం చేశారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తామని చెప్పారు.వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని 2025 జనవరి 10 నుంచి శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. జనవరి 19వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తులకు ఈ అవకాశం ఉంటుంది. ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని ఆలయన ఈవో జె.శ్యామల రావు తెలిపారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి కీలక విషయాలను వెల్లడించారు. అన్నిరకాల ప్రివిలేజ్ దర్శనాలు రద్దవుతాయని చెప్పారు. ఈవో చెప్పిన ముఖ్య విషయాలు ఇక్కడ చూడండి?

దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తారు. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలను రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు.

సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చు.ఆఫ్‌లైన్‌లో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు ఇస్తారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్ల ద్వారా టోకెన్లు మంజూరు చేస్తారు.జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేస్తారు. తదుపరి రోజులకు (13 నుండి 19వ తేదీ వరకు) ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు.భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేస్తారు.దర్శన టోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతించడం జరుగుతుంది. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది.భక్తుల అధిక రద్దీ దృష్ట్యా ఈ 10 రోజులలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు, అయితే ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులు స్వయంగా వస్తే వారికి మాత్రం శ్రీవారి దర్శనం కల్పించడం జరుగుతుంది.జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగుతుంది. జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరదంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు.జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 30వ తేదీ నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి.

# అంబేద్కర్ పార్క్ నిర్వహణ ఎలా

విజయవాడ, డిసెంబర్ 31, విజయవాడ నగరం నడిబొడ్డున సరిగ్గా ఏడాది క్రితం ప్రారంభించిన 206 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహ నిర్వహణ భారంగా మారిందని వివిధ ప్రభుత్వ శాఖలు చేతులెత్తేస్తున్నాయి. ప్రతి నెల రూ.21లక్షలు ఖర్చు పెట్టాల్సి వస్తుండటంతో విగ్రహ నిర్వహణ భారాన్ని వదిలించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం జరుగుతోంది.అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం పేరుతో ఈ ఏడాది జనవరిలో విజయవాడలో 206 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. నగరం మధ్యలో ఉన్న పిడబ్ల్యూడి గ్రౌండ్స్‌లో 125 అడుగుల విగ్రహాన్ని 80 అడుగుల ఎత్తైన పీఠంపై ఏర్పాటు చేశారు.19ఎకరాల స్వరాజ్యమైదానంలో భారీ విగ్రహ నిర్మాణాన్ని చేపట్టడం ద్వారా రాజకీయంగా లబ్ది కలుగుతుందని వైసీపీ భావించింది. రూ.200కోట్ల అంచనాలతో చేపట్టిన పనులు చివరకు రూ.400కోట్లకు పెరిగిపోయాయి. తెలంగాణలో అందులో సగం ఖర్చుతోనే అన్ని పనుల్ని పూర్తి చేశారు. ఏపీలో ఖర్చు అంచనాలను మించిపోయినా ఇంకా పనులు మాత్రం పూర్తి కాలేదు. కొందరు ఐఏఎస్ అధికారులు విగ్రహ నిర్మాణంలో చేతివాటం ప్రదర్శించారనే ఆరోపణలు ఉన్నా దానిపై ఎలాంటి విచారణ చేయలేదు.అంబేద్కర్ విగ్రహ నిర్మాణంలో భాగంగా చేపట్టిన పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు స్మృతివనం నిర్వహణకు ప్రతి నెల రూ.21లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇంత డబ్బును వెచ్చించడం తమకు భారం అవుతోందని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం భావిస్తున్నాయి. విగ్రహ సందర్శన, ఎంట్రీల కోసం వసూలు చేస్తున్న ఫీజులతో నెలకు రూ.ఐదారు లక్షలు కూడా ఆదాయం రావడం లేదు. దీంతో ఈ ప్రాజెక్టును ఎలా వదిలించుకోవాలనే యోచనలో ప్రభుత్వ శాఖలు ఉన్నాయి. దీనికి ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లను ఆహ్వానించాలని ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ఉంది.అంబేద్కర్ సామాజిక న్యాయ శిల్పం ఉన్న ప్రాంగణాన్ని ఆదాయం వచ్చేలా తీర్చదిద్దాలనే ఆలోచన ఉన్నా దానిపై ఎలా ముందుకు వెళ్లాలనే విషయంలో స్పష్టత కొరవడింది. ఇటీవల ఈ ప్రాంగణంలో అనధికారిక ప్రదర్శన ఏర్పాటు చేయడంతో అంబేద్కర్ విగ్రహంపై ఈ రగడ మొదలైంది.అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన ఇరిగేషన్ శాఖకు చెందిన పీడబ్ల్యూడీ గ్రౌండ్స్‌ను స్వరాజ్య మైదాన్‌గా గుర్తింపు ఉంది. స్వాతంత్ర్యానికి ముందు నుంచి నగరంలో సువిశాలమైన ప్రాంగణానికి గుర్తింపు ఉంది. ఈ ప్రాంగణానికి ఘనమైన చరిత్ర ఉంది. విజయవాడ నగరంలో మధ్యలో విగ్రహ ఏర్పాటు ద్వారా ఓటర్లకు చేరువ కావాలనే ఉద్దేశంతో నగరం మధ్యలో విగ్రహ ప్రతిష్టాపన చేసినా అది ఫలించలేదు. విగ్రహ నిర్మాణానికి ముందు పీడబ్ల్యూడీ గ్రౌండ్స్‌లో క్రమం ప్రైవేట్ ఎగ్జిబిషన్లు నడిచేవి.ఈ ప్రాంగణం సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ చేతిలోకి వచ్చాక కొందరు ఆదాయం కోల్పోయారు. ఇటీవల విగ్రహ ప్రాంగణంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడంతో రగడ మొదలైంది. ఓ వైపు ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదంటూనే ప్రైవేట్ ప్రదర్శనలు ఏర్పాటు చేయడంపై ప్రత్యర్థులు ప్రచారం ఉధృతం చేశారు. జిల్లా యంత్రాంగం, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ నిర్వాకంతో ఈ రగడ మొదలైనట్టు తెలుస్తోంది.విజయవాడ నగరం మధ్యలో సువిశాలమైన స్థలంతో పాటు పార్కింగ్ సదుపాయాలతో ఉన్న ప్రాంగణాన్ని విదేశీ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలని 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు ప్రణాళికలు రూపొందించారు. ఇందుకు అవసరమైన డిజైన్లను కూడా రూపొందించారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు కోట్లాది రుపాయల్ని ప్రైవేట్ హోటళ్లకు చెల్లిస్తున్నారు. విజయవాడలో నిర్మిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటే ప్రభుత్వానికి ఖర్చు కలిసొచ్చే అవకాశం కూడా ఉంటుంది. ప్రైవేట్ హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్లకు కమిషన్ల ప్రాతిపదికన పెద్ద ఎత్తున బిల్లులు చెల్లించడానికి ఏపీ ప్రభుత్వ శాఖలు అలవాటు పడిపోయాయి.అంబేద్కర్ పార్క్‌లో ఆడిటోరియం, మ్యూజియం, కాన్ఫరెన్స్ హాళ్లలో ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం ఉన్నా ఆ దిశగా ఆలోచించడం లేదు. ఈ హాళ్లను ప్రైవేట్ కార్యక్రమాలకు కూడా అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయం సంపాదించుకునే అవకాశం ఉంటుంది.మరోవైపు అంబేద్కర్ పార్క్ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడంపై ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లను ఆహ్వానించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ క్రమంలో రూ.400కోట్లతో నిర్మించిన పార్క్ నిర్వహణను ప్రైవేట్ వారికి కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు కూడా ఉన్నాయి.గత పాలకుల అసమర్థత, అనాలోచిత నిర్ణయాలతో

రాష్ట్రానికి తీరని నష్టం జరిగింది. విధ్వంసమైన వ్యవస్థలను పునరుద్ధరిస్తున్నాము. భావితరాలకు ఉపయోగపడే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ప్రజల్లో చర్చ జరగాలని ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు హైబ్రీడ్ విధానంలో ప్రైవేటు పార్టనర్ షిప్‌ను చేర్చే అంశాన్ని ఆలోచిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే ప్రాజెక్టు గురించి కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించానని డీపీఆర్ పూర్తి చేసి 2-3 నెలల్లో టెండర్లు పిలుస్తామన్నారు. సకాలంలో నిధులు అందితే మూడేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు.

## నమ్మించి మోసం చేసిన కూటమి

విశాఖపట్నం,ఈ ఏడాది వైఎస్ఆర్సీపీ, కూటమి ప్రభుత్వాల మధ్య వ్యత్యా సం చూశారని,ప్రజలు నమ్మించి మోసం చేసిన పార్టీ కుటమిదని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు.ఇచ్చిన మాట నిలబె ట్టుకున్న పార్టీ వైఎస్ఆర్సీపీ అని, కూటమి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,వైఎస్ జగన్ పాలనలో అనేక సంస్కరణ లు తీసుకువచ్చారని,ఐదేళ్ళలో 2.75 లక్షల కోట్లు ప్రజల ఖాతాలో వేశారని,భోగాపురం ఎయిర్పోర్ట్, సచివాలయాలు, మెడికల్ కాలేజీ లు నిర్మించారని అన్నారు.నాడు నేడు ద్వారా విద్య వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చా రని,ఆర్టీసీని ప్రభుత్వ రంగంలో విలీనం చేశారని,డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామని మొదటి సంతకం చంద్రబాబు పెట్టారని, ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## కూరగాయల వ్యాపారి దారుణ హత్య

తిరుపతి,తిరుపతి నగరంలోని ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్లో ఒక కూరగాయల వ్యాపారి ని హత్య చేసారు. కత్తిపోట్లకు గురైన వ్యక్తి ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడు.మృతుడు కలికిరి కి చెందిన కూరగాయల వ్యాపారి అజమతుల్లా (38)గా పోలీసులు గుర్తించారు. హత్య చేసిన వ్యక్తి నిమ్మకాయల వీధికి చెందిన రుద్ర, అతని కుమారులు యశ్వంత్ కళ్యాణ్ లు. మృతుడికి ఇవ్వవలసిన చిన్నపాటి అప్పు కోసం గొడవపడి హత్య చేసినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. హంతకుడు తో పాటు ఇరువురు కుమారులను, కత్తిని స్వాధీనం చేసుకున్నారు.

## గూడూరు అర్బన్ రూరల్ మండలాల అద్యక్షుల ఏకగ్రీవంగా ఎన్నిక.



విభారే న్యూస్. కర్నూల్ ప్రతినిధి. డిసెంబర్ 31 కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ గూడూరు అర్బన్ మండల నూతన అధ్యక్షుడిగా నవీన్ వేదవ్యాస్ ను ఆర్ ఓ సాయిప్రదీప్ ఏకగ్రీవంగా నామినేషన్ వేసి ఎన్నికయ్యారు రూరల్ మండల నూతన అధ్యక్షుడిగా వెంకటేష్ ను ఆర్ ఓ శ్రీరాములుయాదవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నామినేషన్ తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వేల్పులగోపాల్ మల్లేష్ నాయుడు వాల్మికి కార్పొరేషన్ డైరెక్టర్ మురళినాయుడు నిలప్ప రాజశేఖర్ గణమద్దిలేటి మధుతారక్ అనంద్ శంకర్ రాజేష్ మరియు బూతు అద్యక్షులు తదితర నాయకుల సమక్షంలో ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించారు.

## పెన్షన్ ఒక రోజు ముందే పంపిణీ

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 31--అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు ఒక రోజు ముందే కొత్త సంవత్సరం సంబరం చేసుకున్నారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నందికొట్కూరు పట్టణం, ముచ్చుమర్రి గ్రామాలలో అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త ఏడాదికి ఒక రోజు ముందే అర్హులకు పెన్షన్ అందించి వారి కుటుంబాల్లో ఆనందం నింపిన విజనరీ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. దివ్యాంగులు, వితంతు, వృద్ధులు, ఒంటరి మహిలు, గీత, నేత,డప్పు కళాకారులు, ఫిషరీస్ తదితర అర్హులైన వారందరికీ టీడీపీ ప్రభుత్వం పెన్షన్ అందించి వారి ఇళ్లలో ఆనందాన్ని అందించిందని, చంద్రబాబు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వానికి పెన్షన్ దారులు అండగా నిలువాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## ఫించన్లు పంపిణీ చేసిన కమిషనర్




-- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 31-పట్టణంలోని బొమ్మల సత్రం యందు మంగళవారం మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసారు. పింఛన్ లబ్ధిదారుల ఇళ్ల దగ్గర కు స్వయంగా వెళ్లి పింఛన్ల మొత్తాలను కమిషనర్ నిరంజన్ రెడ్డి అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ అదేశాలమేరకు ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం కల్లా 99 శాతం పంపిణీ పూర్తి అవుతుందని అన్నారు. మిగిలిన వారికి మరుసటి రోజు ఇంటి వద్దనే పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపరైజర్ మురళీధర్. ఇన్ స్పెక్టర్లు లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. లక్ష్మినారాయణ. సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# రెండవ రోజు కొనసాగుతున్న కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు





విభారే న్యూస్. కర్నూల్ ప్రతినిధి. డిసెంబర్ 31దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీఎస్పీ 2 వ బెటాలియన్ లో రెండవ రోజు దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. 600 మంది అభ్యర్దులను పిలిచారు. ఇందులో 266 మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, చాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

# పులిమద్ది లో పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 31--నంద్యాల : రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం భాగంగా నంద్యాల మండలం పులిమద్ది గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పింఛన్లు పంపిణీ చేసారు. ఫించన్ దారులతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం ఎలా ఉంది, ఫింఛన్ ఎంత వస్తోంది, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం 40 ఎళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందన్నారు, ఇచ్చిన మాటలన్ని తప్పి జగన్ మాట, మడమ తిప్పేసారన్నారు, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవగానే ఇచ్చిన మాట ప్రకారం ఫించన్ పెంచాడని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడం మొదలెట్టాడని, సంక్షేమం తో పాటు అభివృద్ధి చేసి చూపిస్తున్నాడన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటుపడిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకపక్క అభివృద్ధితో పాటు మరోపక్క సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. అలాగే ప్రతి నెల 1 వ తేదీ టౌన్ లలో , గ్రామాల్లో పింఛన్లు పంపిణీ ఒక పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో బటన్ నొక్కడం తప్పితే ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంత కష్టమైన ఈ కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని అన్నారు. టీడీపీ ఈ ఆరు నెలల పాలనలో పింఛన్లు పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు సౌకర్యం కల్పించామని చెప్పారు. పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించి కష్టపడతారని అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , ఎస్ ఆర్ బి సి డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ నయాబ్ మహమ్మద్ ఫయాజ్ , అమర్నాథ్ రెడ్డి , కృష్ణారెడ్డి , పురుషోత్తం రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , పోలూరు జోగిరెడ్డి , జేయుడు , అధికారులు , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 31--ఈనెల 7, 8, 9 తేదీలలో ఆత్మకూరు పట్టణంలో జరిగే ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమంలో ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణం శ్రీశైలం రోడ్ లో తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమ ఏర్పాట్ల పనులను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా ఏర్పాట్లకు కోసం ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలను విడుదల చేసిందని, జనవరి 7 ,8 ,9 తేదీలలో జరగబోయే ఇజ్ తేమా కార్యక్రమానికి రాయలసీమలోని ఆరు జిల్లాల నుండి వచ్చే రెండు లక్షల మందికి ఏర్పాటు చేసే సదుపాయాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులు, ఇజ్ కమిటీ సభ్యులను మంత్రి సూచించారు. ముస్లింలతో పాటు క్రిస్టియన్ సోదరుల క్రిస్మస్ పండుగ సందర్భంగా ఐటీ కార్యక్రమాలకు ప్రభుత్వం కోటి రూపాయలను కేటాయించి ప్రతి జిల్లాలో వేడుకలను అధికారికంగా నిర్వహించి పాస్టర్లను, ప్రతిభగల క్రిస్టియన్ సోదరులను ఘనంగా సన్మానించుకోవడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో మస్జీద్ ఇమాములు, మౌజన్లు, పాస్టర్లకు గౌరవ వేతనం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా షాదిఖానాలు, ఖబరిస్తాన్ ల ప్రహరీ గోడల నిర్మాణాల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం నిత్యం పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. 2019లో నిర్వహించిన అంతర్జాతీయ తబ్లీగ్ ఇస్తేమాకు ప్రభుత్వం 10 కోట్ల రూపాయలను కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఇస్తేమా కార్యక్రమానికి అధికారులు, ఇజ్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమాచార వ్యవస్థ లోపం లేకుండా ఇజ్ కమిటీ సభ్యులు కోరిన మేరకు వాకీ టాకీ సెట్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరు జిల్లాల నుండి వచ్చే దాదాపు రెండు లక్షల మందికి అవసరం అయ్యే టాయిలెట్లు, పారిశుద్ధ్యం, త్రాగునీటి వసతి, ఆహార పదార్థాలు పంపిణీ తదితర అన్ని ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇజ్ తేమా కార్యక్రమంలో వైద్య శిబిరాల ఏర్పాట్లు, బార్కేడింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని పంచాయతీరాజ్, డిఎంహెచ్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 10 లక్షల చదరపు అడుగుల్లో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ఇస్తేమా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇజ్ తేమా కార్యక్రమానికి రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి అందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు.

## ఈనాడు జిల్లా జూనియర్ క్రికెట్ బాలుర జిల్లా విజేత ఎస్వీఆర్ కాలేజ్.



నంద్యాల గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ క్రికెట్ జూనియర్ బాలుర విభాగంలో నంద్యాల పట్టణంలోని ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల బాలుర జట్టు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ క్రీడాకారులను అభినందిస్తూ వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ తమ విద్యాసంస్థ చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్ ఇస్తున్నట్లు తెలిపారు విద్యార్థుల విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు కిరణ్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి గారు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ 2025.

### ముఖ్య అతిథి... శ్రీ బస్తీపాటి నాగరాజు

ఎం పి కర్నూలు జిల్లా సమయం.. ఉదయం 11.30 01-01-2025.గౌరవనీయులైన మన ప్రజా పరిరక్షణ సమితి సభ్యులందరికీ నా యొక్క నమస్కారాలు మిత్రులారా రేపు అనగా 01/01/2025 జనవరి నెల ఒకటో తారీకు గడిచిన 2024 సంవత్సరం నుండి 2025 వరకు మనల్ని ఎంతగానో ప్రేమించిన ఆ దేవుడు ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా ఎంతోమంది మన తోటి మిత్రులు సహచరులు బంధువులు వీరందరూ ఈ కొత్త సంవత్సరాన్ని చూడకుండానే అస్తమయం చెంది ఉన్నారు,వారికి లేని అవకాశాన్ని దేవుడు మనకు కలగజేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ రేపు నాడు మనం కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికి ఒకరు చెప్పుకొని స్వీట్ పంచుకొని కెక్ కట్ చేసుకుని క్యాలెండర్ ఆవిష్కరణకు మన ముఖ్య అతిథిగా కర్నూలు ఎం పి శ్రీ బస్తిపాటి కురువ నాగరాజు గారు చేతుల మీదుగా ఆవిష్కరణ జరుగును. కార్యక్రమంలో పాల్గొనేందుకు సభ్యులు అందరూ మన ప్రజా పరిరక్షణ సమితి కార్యాలయం లో జరుగును సమయం ఉదయం 11.30 నిమిషం లకు అందరూ తప్పక హాజరు కాగలరని మనవి. కార్యాలయం అడ్రస్ డాక్టర్ పద్మన్న క్లినిక్ పైన చల్ల వారి వీధి రెండో లైన్ ఆర్టీసీ న్యూ బస్టాండ్ కర్నూల్.

## 17 గ్రామాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ



కర్నూలు, డిసెంబర్ 31 :- జిల్లాలో గురువారం (2-01-2025) 17 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు...×ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలంలోని హెచ్ కైరవాడి గ్రామము, నందవరం మండలంలోని రాయచోటి గ్రామం, ఎమ్మిగనూరు మండలంలోని గార్లదిన్నె గ్రామము, కోసిగి మండలంలోని కడిదొడ్డి గ్రామము,కౌతాళం మండలంలోని బంటకుంట గ్రామం, సులికేరి గ్రామము, మంత్రాలయం మండలంలోని పరమాన్ దొడ్డి గ్రామం, పెద్ద కడుబూరు మండలంలోని కంబాలదిన్నె గ్రామము,ఆదోని మండలంలోని మాంత్రికి గ్రామం,హోలగుంద మండలంలోని ముడట మాగి గ్రామము,కర్నూలు రెవెన్యూ డివిజన్ లోని ఓర్వకల్లు మండలంలోని బొడ్డువాని పల్లె గ్రామం, కల్లూరు మండలంలోని సల్కాపురము గ్రామము, వెల్దుర్తి మండలం లోని గోవర్ధనగిరి గ్రామం, కర్నూలు రూరల్ లోని నూతనపల్లి గ్రామం, పత్తికొండ రెవిన్యూ డివిజన్లోని క్రిష్ణగిరి మండలంలోని తాళ్ల గోకులపాడు గ్రామము, ఆస్పరి మండలంలోని శంకర్ బండ గ్రామము, ఆలూరు మండలంలోని అగసగల్లు గ్రామము,మొత్తము 17 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు...×

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190